నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం | మార్చి 28, 2024 | www.navatelangana.com

హుండీ ఆదాయం రూ.5.29 లక్షలు

- శ్రీ కాలభైరవ స్వామి హుండీ లెక్కింపు

నవతెలంగాణ-రామారెడ్డి



మండలంలో ఇస్సన్నపల్లి (రామారెడ్డి)లో వెలిసిన శ్రీ కాలభైరవ స్వామి ఆలయ హుండీ లెక్కింపును బుధవారం దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సుప్రియ, ఆలయ ఈవో ప్రభు ఆధ్వర్యంలో నిర్వహించారు. 90 రోజులకు గాను స్వామివారికి రూ 5, 29,181 వచ్చినట్లు ఈవో ప్రభు తెలిపారు. కార్యక్రమంలో భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు బోర్డుపై పేరుమార్పు

నవతెలంగాణ-బోధన్



బోధన్ మండలం బెల్లాల్ గ్రామ పంచాయతీ కార్యాలయం పై ఉన్న సమాచార హక్కు చట్టం బోర్డు పై నూతనంగా బదిలీపై వచ్చిన ఎంపీడీవో పేరు కాకుండా గతంలో బోధన్ ఎంపీడీవో గా పనిచేసి బదిలీపై వెళ్లిన పర్బన్న పేరు ఉండడంపై నవతెలంగాణ దినపత్రికలో బుధవారం "ఎంపీడీవో మారిన పేరు మారలే" అంటూ వార్త ప్రచురితమైనది. ఆ వార్తకు స్పందించిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు బదిలీపై వెళ్లిన ఎంపీడీవో పర్బన్న పేరును తొలగించి, ప్రస్తుతం బోధన్ ఎంపీడీవో గా పనిచేస్తున్న వెంకటేష్ జాదవ్ పేరును గ్రామపంచాయతీ గోడలపై రాయించారు.



మున్సిపల్ కార్యాలయం ముట్టడి

- సీఐటీయూ ఆధ్వర్యంలో కదం తొక్కిన కార్మికులు
- పెండింగ్ వేతనాలు చెల్లించి,
- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్
- సానుకూలంగా స్పందించిన కమిషనర్

నవతెలంగాణ-కామారెడ్డి

మూడు నెలల బకాయిలు వేతనాలు చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు కదం తొక్కారు. బుధవారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యాలయం డోర్ గడియ బిగించి కార్యాలయం ఎదుట బైటాయించి పెద్దఎత్తున నినాదాలు చేశారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ హాజరై మాట్లాడారు. మున్సిపల్‌లో పని చేస్తున్న వందమంది కార్మికులకు మూడు నెలల బకాయి పడిన వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, పీఎస్ఐ, ఏరియర్స్ చెల్లించాలని మున్సిపల్ సానిటేషన్ వాటర్ వర్క్స్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.


వివరాలు మెయిన్‌లో..

మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు



5కె రన్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్



5కె రన్‌లో పాల్గొన్న యువకులు, యువతులు

ప్రజాస్వామ్య పరిణతి చాటాలి

- ఓటర్లందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి
- 5కె రన్‌లో కలెక్టర్ జితేశ్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి డెస్క్

అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.స్వీప్ కార్యక్రమంలో భాగంగా బుధవారం 5కే రన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జెండా ఊపి ప్రారంభించారు. నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే అంశంతో మున్సిపల్ కార్యాలయం నుంచి 5 కే రన్ ఇంద్ర గాంధీ స్టేడియం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేసి ప్రజాస్వామ్య పరిణతిని చాటాలన్నారు. ఓటు వజ్రాయుధం వంటిదని, ఎలాంటి ప్రలోభాలకు లోను కావద్దని సూచించారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కును తమకు నచ్చిన నాయకున్ని ఎన్నుకొని అవకాశం కల్పించిందని సూచించారు. ఏప్రిల్ 1, 2024 నాటికి 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని, పోలింగ్ శాతాన్ని పెంచడానికి తమ వంతు తోడ్పాటును అందించాలని కోరారు. కుల, మతాలు, జాతి భేదం లేకుండా రాజ్యాంగం తమకు నచ్చిన వ్యక్తికి ఓటు వేసే అవకాశాన్ని ఇచ్చిందని, దానిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎస్పీ సింధు శర్మ, కామారెడ్డి ఆర్డిఓ రఘునాథ్ రావు, సిపిఓ రాజారాం, ఎన్నికల నోడల్ అధికారి వెంకటేష్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, కార్యదర్శి సాయిలు, టీజీవో అధ్యక్షుడు దేవేందర్, ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి, ప్రతినిధులు, యువకులు, ఉద్యోగులు, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీరులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రైవేటు విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

వీగిన రామడుగు సొసైటీ అవిశ్వాసం

- సభ్యులు గైర్హాజరు

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని రాముడుగు సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాసం వీగింది. బుధవారం అవిశ్వాసం తీర్మానంపై సమావేశం నిర్వహించగా.. కోరం లేకపోవడంతో అవిశ్వాసం వీగిపోయినట్టు డిసిఓ శ్రీనివాస్ రావు ప్రకటించారు.

వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని రామడుగు సొసైటీలో గత అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మారిన సమీకరణాల దృశ్య సొసైటీ పాలకవర్గంలో చైర్మన్ ధర్మయ్య గారి రాజేందర్ రెడ్డి, అలాగే వైస్ చైర్మన్ తూటికురా నర్సారెడ్డిని మార్చాలని పాలక వర్గంలో చీలికలు ఏర్పడ్డాయి. దీంతో గత నెల నుండి పాలక వర్గ సభ్యులను గుట్టు చప్పుడు కాకుండా పావులు కలుపుతూ ఏకంగా క్యాపునకు తరలించినట్లు సమాచారం. దీంతో కల్లెడ చిన్నగంగాదర్ ఏడుగురు సభ్యులను తన వైపు అనుకూలంగా మార్చుకొని అవిశ్వాసాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిసింది. బుధవారం అధికారుల సమక్షంలో అవిశ్వాసం తీర్మానిచేందుకు అధికారులు సభ్యులకు నోటీసులు అందించినట్లు డిసిఓ శ్రీనివాస్ రావు వెల్లడించారు. ఈసందర్భంగా సిఐ భిక్షపతి ఆధ్వర్యంలో, ఎస్ఐ విక్రమ్ తమ సిబ్బందితో ఉదయం 9 గంటలనుండి పోలీసులతో గట్టి బందోబస్తు నిర్వహించారు.



సమావేశానికి గైర్హాజరైన సభ్యులు.. ఖాళీగా దర్శనమిచ్చిన కుర్చీలు



పోలీసుల బందోబస్తు

సభ్యులకు ఇచ్చిన సమయం 11 గంటలు కాగా వారు 12 దాటిన తర్వాత కూడా ఏఒక్కరిని తమ సభ్యులను తీసుకొని కార్యాలయానికి చేరుకోక పోవడంతో అధికారులు చేసేదేమిలేక ఉన్నత అధికారుల ఆదేశాల అనుసారం, చట్టబద్ధంగా కోరం ఫామ్ కానందున అవిశ్వాసం వీగినట్లు డిసిఓ శ్రీనివాస్ రావు ప్రకటించారు. దీంతో సొసైటీ సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాసం వీగిపోయింది. ఏదేమైనప్పటికీ పాలక వర్గ సభ్యులకు చెదిరి పోకుండా చైర్మన్ రాజేందర్ రెడ్డి జాగ్రత వహించినట్లు తెలిసింది. అవిశ్వాసంలో నెగ్గాలంటే 9 మంది సభ్యులు అవసరమని, అదీకాకుండా ఆ ఏడుగురు సభ్యులకైనా తీసుకొని వచ్చే సాహసం కూడా చేయలేదని విమర్శలు వినిపిస్తు న్నాయి. ఏదేమైనప్పటికీ చైర్మన్ తన పదవిని కాపుడుకు నేందుకు చేసిన ఎత్తుగడల్లో నెగ్గారు. ఇక ఉన్న సంవత్సరకాలం పదవిని పదిలపర్చుకున్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ పోశన్న, జూనియర్ అసిస్టెంట్ ఆనంద్, మండలంలోని ఆయా సొసైటీల కార్యదర్శులు, సంతోష్‌రెడ్డి, గంగానర్సయ్య, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రమైన నీరు అందించాలి

- ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నయూమ్



జీపీ కార్యదర్శులతో మాట్లాడుతున్న ఏఈ

నవతెలంగాణ-జుక్కల్

పరుశుభ్రమైన నీటిని అందించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని జుక్కల్ ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ నయూమ్ అన్నారు. బుదువారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో శ్రీనివాస్, ఉపాధిహామీ ఈసీ స్వామీ దాస్ అధ్యక్షతన 30 గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. పరిశుభ్రనైన తాగునీరు అందించే విధంగా తీసుకోవాల్సిన చర్యలు చర్చించారు. నీటి సమస్యలు గర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని, వాటర్ ట్యాంకుల క్లోరినేషన్, నిత్యం నీటిని పరీక్షలు చేసి నివేదికలు అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఏదైనా సమస్యలుంటే పరిష్కారం కోసం తమ దృష్టికి తేవాలని సంభందిత శాఖ అధికారులకు విషయాలు అందించాలని పరిష్కరిస్తామని సూచించారు. నీటీ టెస్ట్ కిట్‌లను ముప్పై జీపీల కార్యగర్శులకు వాడే విదానం పైన అవగాహన కల్పించి , కిట్ లను అన్ని జీపీల సెక్రెటరీలకు అందించారు. కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాస్ , ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ నయూమ్, ఉపాదీహామీ ఈసీ స్వామీ దాస్, జీపీ కార్యదర్శులు, సిబ్బంది తదితరలులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు

- డిపిఓ తరుణ్‌కుమార్



మాట్లాడుతున్న డిపిఓ తరుణ్‌కుమార్

నవతెలంగాణ-బోధన్

తగ్గెల్లి గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపడతామని జిల్లా పంచాయతీ అధికారి తరుణ్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన తగ్గెల్లి గ్రామాన్ని సందర్శించి నీటి సమస్యపై గ్రామస్తులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీటి సమస్య ఉందని గ్రామస్తులు ఎంపీడీవో దృష్టికి తేవడంతో ఆయన ఉన్నత అధికారులకు సమాచారం ఇచ్చారు. దాంతో స్పందించిన డిపిఓ బుధవారం తగ్గెల్లి గ్రామాన్ని సందర్శించి తాగునీటి సమస్యపై గ్రామస్తులతో మాట్లాడి సమస్య తెలుసుకున్నారు. దాంతో ఆయన గ్రామం సమీపంలోని మంజీర నదిలో తాగునీటి కోసం నూతనంగా బోర్ వేయించి గ్రామస్థుల తాగునీటి సమస్య పరిష్కరించారు. అనంతరం ఆయన సాలుర గ్రామపంచాయతీని సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న సందర్భంగా పన్నుల వసూళ్లపై పంచాయతీ కార్యదర్శుల నుంచి పన్ను వసూలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మార్చి చివరి వరకు 100శాతం పన్ను వసూలు పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఆయన వెంట ఈఈ రఘు, గ్రామీణ నీటి పారుదల శాఖ ఏఈ అనిల్, ఎంపీఓ మధుకర్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

బోధన ఫీజులు వెంటనే చెల్లించాలి

- బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల బోధన ఫీజులను వెంటనే చెల్లించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు అన్నారు. జిల్లా కేంద్రంలో జరిగిన బీసీ విద్యార్థి సంఘ సమావేశంలో జిల్లా అధ్యక్షులు నీల నాగరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ విద్యార్థుల బోధన ఫీజులు, ఉపకార వేతనాల బకాయిలు మూడేళ్ళుగా విడుదల కాలేదన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి సుమారు 5,600 కోట్ల బకాయిలు పెరుకుపోయాయి. ప్రభుత్వం బోధన ఫీజులు చెల్లిస్తుందన్న ఆశతో కోర్సులు పూర్తి చేసిన వారికి కళాశాలల యాజమాన్యాలు ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేందుకు నిరాకరించడం వల్ల విద్యార్థులు ఉన్నత కోర్సుల్లో చేరేందుకు తీవ్ర సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.

సంక్షేమ శాఖలు మంజూరు చేసిన బిల్లులు ట్రెజరీ లో నిలిచిపోవడం వల్ల ఈ ఆర్థిక సంవత్సరంలో జారీ చేసిన దాదాపు 1500 కోటలకు పైగా బిల్లులకి సంబంధించిన టోకెన్లు అక్కడే ఉన్నాయన్నారు.



మాట్లాడుతున్న బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు

ఒక ఆర్థిక సంవత్సరంలో జారీ చేసిన బిల్లులు మార్చి 31 లోగా చెల్లుబాటు కావాలి, లేదంటే వెనక్కు వెళ్లిపోతాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి బోధన ఫీజులు, ఉపకార వేతనాలని వెంటనే చెల్లించాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.దయాకర్, వడ్ల రాజేందర్, వంశీ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నేడే రక్తదాన శిబిరం

నవతెలంగాణ-కామారెడ్డి

నేడు కామారెడ్డి జిల్లా కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నామని, రక్తదాతలు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని డాక్టర్ బాలు కోరారు. బుధవారమిక్కడ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కామారెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో రక్త నిల్వలు లేని కారణంగా రక్తహీనతతో వైద్యశాలకు వచ్చే గర్భిణులకు, వివిధ ఆపరేషన్ల నిమిత్తమై వచ్చే వారికి తీవ్రమైన ఇబ్బందులు అవుతున్నాయని వారి ఇబ్బందులను తొలగించడం కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్ ఐవిఎఫ్ ల ఆధ్వర్యంలో గురువారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు రక్తదాన శిబిరాన్ని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర డిగ్రీ కళాశాల సరంపల్లి నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదానం చేయాలనుకున్న వారు వారి వివరాలను 9492874006 నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రామలక్ష్మి, ప్రిన్సిపాల్ అన్నపూర్ణ తెలియజేశారు.

పేపర్ వ్యాల్యుయేషన్
పూర్తయిన వెంటనే రెమ్యూనరేషన్ ఇవ్వాలి

- గత సంవత్సరం 20 శాతం కట్ చేసిన అమౌంట్ వెంటనే ఖాతాలో వేయాలి
- భోజన విరామ సమయంలో వినతి పత్రం అందజేసిన వివిధ అధ్యాపక సంఘ నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

వాల్యుయేషన్ సంబంధించిన రెమ్యూనరేషన్ ను వ్యాల్యుయేషన్ పూర్తయిన మరుసటి రోజు ఇప్పించేలా చూడాలని డిఐఈఓ రఘురాజ్, క్యాంప్ ఆఫీసర్ రవికుమార్‌ను వివిధ ప్రైవేట్ ఎయిడెడ్ ప్రభుత్వ లెక్చరర్స్ సంఘాల ఆధ్వర్యంలో లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కోరారు. బుధవారం భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మామిడి విట్టల్ మాట్లాడుతూ.. గత సంవత్సరం వాల్యుయేషన్ అనంతరం 20 శాతం కట్ చేసి మా ఖాతాలలో వేయడం జరిగిందని, ఆ డబ్బులు వస్తాయని ఇప్పటివరకు ఎదురుచూస్తున్నా ఇంకా రాలేవని వెంటనే ఆ డబ్బులను తమ ఖాతాలలో జమ చేసేలా చూడాలని అన్నారు. ఈ సంవత్సరం అలా జరగకుండా వాల్యుయేషన్ పూర్తి అయిన వెంటనే మొత్తం డబ్బులు వచ్చేలా చూడాలని ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ప్రైవేట్ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్స్‌కు వేసవికాలంలో సాలరీ ఉండదని, పేపర్ వాల్యుయేషన్ చేయించుకున్న తర్వాత కూడా ఇలా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తే ప్రైవేట్ లెక్చరర్స్ ఇబ్బందులు పడుతున్నారని ఇకనైనా వెంటనే వచ్చేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఏ రామకృష్ణ, ఏ విష్ణు, కె. గంగాధర్, జె.గంగాధర్, బి. భాస్కర్, పెందోటి చంద్రశేఖర్, శ్రీనివాస రాజ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పేపర్ వ్యాల్యుయేషన్ అధికారితో మాట్లాడుతున్న ప్రయివేటు, ఎయిడెడ్ లెక్చరర్‌లు

రామారెడ్డి మండలాన్ని
కామారెడ్డి నియోజకవర్గంలో కలపండి

- ప్రజల సౌలభ్యం కోసం పార్టీలకతీతంగా పోరాడుదాం : జడ్పీ ఫ్లోర్ లీడర్

నవతెలంగాణ-రామారెడ్డి

పరిపాలన సౌలభ్యం కోసం, ప్రజల ఆకాంక్ష మేరకు రామారెడ్డి మండలంలోని ఎల్లారెడ్డి నియోజకవర్గ గ్రామాలను కామారెడ్డి నియోజకవర్గంలో కలపాలని జిల్లా పరిషత్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గిరెడ్డి మహేందర్‌రెడ్డి కోరారు. పార్టీలకతీతంగా, యువజన సంఘాలు, ప్రజా సంఘాలు, ప్రజలు ముందుకు వచ్చి పోరాడుదామని పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరుల మాట్లాడారు. ఎల్లారెడ్డి పట్టణం రామారెడ్డి మండల ప్రజలకు దాదాపు 100 కిలోమీటర్లు ఉన్నందున ప్రజలు ప్రజా ప్రతినిధులును కలవడానికి ఇబ్బందిగా ఉందని, ఎన్నికల సమయంలో ఇస్సన్నపల్లి, కాలభైరవ స్వామి, ఈశాన్య మూలన ఉన్నాడని పార్టీలకతీతంగా పూజలు చేసి ఎన్నికల ప్రచారం చేస్తున్నారే గాని, అభివృద్ధికి నోచుకోవటం లేదని తెలిపారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గ గ్రామాలు కలిపి ఉండటంతో ఇరువురు ఎమ్మెల్యే మండలాభివృద్ధికి గత పది సంవత్సరాల నుండి అంతంత మాత్రమే ప్రయత్నించారని, మండల ప్రజలకు 15 నుండి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న జిల్లా కేంద్రం కామారెడ్డికి ప్రతి పనికి వెళ్తుంటారని, అందులో భాగంగానే మండల ప్రజలు ప్రభుత్వ సేవలు వినియోగించుకోవడానికి అధికారులను, ప్రజా ప్రతినిధులను కలవడానికి సులభతరంగా ఉంటుందని పేర్కొన్నారు. త్వరలో అన్ని రాజకీయ, సామాజిక, యువజన సంఘాలతో పాటు మేధావులను కలిసి కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.



మాట్లాడుతున్న నా రెడ్డి మోహన్ రెడ్డి

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
గురువారం మార్చి 28, 2024 www.navatelangana.com

మానాలను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ముప్కాల్

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డిని బుధవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ మానాల మోహన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ యూనియన్ చైర్మన్‌గా నియమితులైన వేళ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసినట్టు తెలిపారు. కలిసిన వారిలో పోల ప్రవీణ్, శ్రీధర్, ప్రశాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



నవతెలంగాణ-రెంజల్

మండలం నీల గ్రామంలో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను అందజేశారని పశు వైద్యాధికారి డాక్టర్ విట్టల్ తెలిపారు. 398 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశామన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది భీమ్రావు, నవీన్, గోపాల్ మిత్ర, భాస్కర్‌గౌడ్, యశ్వంత్, సావిత్రి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు బాజిరెడ్డి పరామర్శ



నవీన్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బాజిరెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

మండలంలోని పాల్దా మాజీ సర్పంచ్ అలాల్ (సుప్రియ) నవీన్ కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి, నిజామాబాద్ రూరల్ మాజీ శాసనసభ్యులు, మాజీ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ బుధవారం పరామర్శించారు. గోవర్ధన్ వెంట మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎంపీపీ బానోత్ అనూష ప్రేమ్ నాయక్, జడ్పిటిసి సుమలత గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, పార్టీ మండల అధ్యక్షులు మధుకర్ రావు, మైనారిటీ సెల్ జమీర్ ఖాన్, మండల ఎస్టీ సెల్ భానోత్ గోపాల్ నాయక్, ఎస్సీ సెల్ మల్లేష్, కెసిఆర్ సేవాదళం రూరల్ కన్వీనర్ దేవేందర్, మండల యువజన అధ్యక్షులు పవన్ కుమార్, సొసైటీ చైర్మన్ జితేందర్, ఎంపిటిసిలు స్వామి, సుబ్బు, గంగాధర్ మాజీ సర్పంచ్‌లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగానికి ప్రమాద ఘంటికలు



సెమినార్ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న పలువురు

నవతెలంగాణ-కంఠేశ్వర్

మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఏప్రిల్ 3న ప్రెస్ క్లబ్‌లో రాజ్యాంగానికి ప్రమాద ఘంటికలు అనే అంశంపై సెమినార్‌ను నిర్వహిసున్నట్లు ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి కన్వీనర్ డాక్టర్ రవీంద్రనాథ్ సూరి తెలిపారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సెమినార్ కు ముఖ్యఅతిథిగా జస్టిస్ చంద్రకుమార్, అతిథులుగా పద్మజాషా, ఎండి అబ్బాస్, నర్రా రామారావు, తదితరులు హాజంవుతున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో ప్రశ్నించే వారిపై, హక్కుల కోసం ఉద్యమిస్తున్న వారిపైన ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందని తెలిపారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలను మార్చేందుకు కుట్రలు సాగుతున్నాయని, ప్రతి ఒక్కరూ దీన్ని వ్యతిరేకించాలని, ప్రజలను చైతన్యం చేసేందుకు ఈ సెమినార్‌ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మల్లు స్వరాజ్యం ట్రస్ట్ కార్యదర్శి రామ్మోహన్‌రావు, షేక్ హుస్సేన్, ఈవిల్ నారాయణ, ప్రసాద్ రావు, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్



కాంగ్రెస్‌లో కండువా వేసుకున్న మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

ఆలూర్ మండలంలోని రాంచంద్రాపల్లికి చెందిన మాజీ సర్పంచ్ గున్నం గంగారాం బుధవారం పట్టణంలో కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. పివిఆర్ భవన్‌లో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తాజా మాజీ ఉప సర్పంచ్ కట్కా భూపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్రె సాయన్న, బీఆర్ఎస్ నాయకులు చేరిన వారిలో ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం అభినందనీయమని వినయ్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో గుత్ప తాజామాజీ సర్పంచ్ గంట చిన్నయ్య, ఎన్ఎస్‌యూఐ ఆర్మూర్ నియోజకవర్గ అధ్యక్షుడు శశికుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

గోల్‌ను చేరుకోవాలి

- విద్యార్థులతో ముచ్చటించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-రెంజల్



మండల కేంద్రంలో పలు కార్యక్రమాల్లో బుధవారం పాల్గొన్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి తన కారును నిలిపి విద్యార్థులతో ముచ్చటించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని భవిష్యత్తులో తమ గోల్‌ను అందుకోవాలని ఆయన తెలిపారు.

భారతి నృత్యానికేతన్ విద్యార్థుల ప్రదర్శన

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని భారతీ నృత్యానికేతన్ చిన్నారులు ధర్మపురిలో జరిగే బ్రహ్మో త్సవాల కార్యక్రమా ల్లో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించి నట్టు నాట్య గురువు సరోజ సుధీర్ ప్రియదర్శిని బుధవా రం తెలిపారు. 18 మంది చిన్నారులు పాల్గొని ప్రదర్శించిన ఈ కార్యక్రమం ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నట్టు తెలిపారు.







5కె రన్‌లో పాల్గొన్న కమిషనర్ మకరంద్

ఐ ఓట్ ఫర్ షూర్

- ఉత్సాహంగా 5కె రన్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వీలుగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో బుధవారం 'ఐ ఓట్ ఫర్ షూర్' అనే నినాదంతో నిర్వహించిన 5కె రన్ ఉత్సాహంగా సాగింది. వివిధ వర్గాల వారు స్వచ్ఛందంగా 5కె రన్‌లో పాల్గొని ప్రజాస్వామ్య పరిణతి చాటారు. వివిధ శాఖల అధికారులతో పాటు డ్వాక్రా సంఘాల సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, యువతీ యువకులు పెద్ద ఎత్తున 5కె రన్‌లో భాగస్వాములయ్యారు. పాత కలెక్టరేట్ నుంచి చేపట్టిన 5కె రన్‌ను నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్ జెండా ఊపి ప్రారంభించారు. ఐ ఓట్ ఫర్ షూర్ అనే నినాదాలు రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ వివిధ వర్గాల వారు ఎన్టీఆర్ చౌరస్తా, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల మీదుగా తిరిగి ఓల్డ్ కలెక్టరేట్ మైదానం వరకు పరుగు నిర్వహించారు. నోడల్ అధికారి నేతృత్వంలో అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తూ 5కె రన్ విజయవంతం చేశారు. 5కె రన్‌లో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శంకర్, స్వీప్ నోడల్ అధికారి సురేష్ కుమార్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ముత్తెన్న, జిల్లా యువజన అధికారిని శైలీ బెల్లాల్, మున్సిపల్ అధికారి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



5కె రన్‌లో పాల్గొన్న యువతులు

కేటీఆర్‌పై చర్యలు తీసుకోవాలి

- కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు

నవతెలంగాణ-కంఠేశ్వర్



ఫిర్యాదు పత్రాన్ని అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావుపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ నిజామాబాద్-1 టౌన్‌లో టీపీసీసీ ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, టిపిసిసి మాజీ అధికార ప్రతినిధి విద్యాసాగర్ కలిసి బుధవారం ఫిర్యాదు చేశారు. వీరితో పాటు అంతరెడ్డి విజయ్‌పాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాహేర్ బిన్ హందాన్ మాట్లాడుతూ.. బీఆఎస్ భవన్, హైదరాబాద్‌లో జరిగిన సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు మాట్లాడుతూ.. మున్సిపల్ శాఖను తన వద్దనే ఉంచుకున్న సిఎం రేవంత్‌రెడ్డి మూడు నెలలుగా డబ్బులు ఇస్తేనే బిల్డింగ్‌లకు అనుమతులు మంజూరు చేస్తున్నారని, అలా వసులు చేసిన రూ.2,500 కోట్లను ఢిల్లీకి పంపించారని, ఓవైపు ఇసుక దందా, రైస్ మిల్లర్లను మరోవైపు బిల్డర్లు, రియల్టర్లను బెదిరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారరని, కత్తెర పెట్టుకొని జేబు దొంగలా తిరుగుతున్నారని అంటూ అన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అప్రతిష్టపాలు చేయాలనే దురుద్దేశ్యంతో ఇలా లేనివి ఉన్నట్లు నిరాధారమైన ఆరోపణలు చేయడం రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా చాలా ప్రమాదకరం అని అన్నారు. కాబట్టి కేటీ.రామారావును విచారణ నిమిత్తమై వెంటనే అరెస్టు చేసి పైవిషయాలను రుజువు చేయాలన్నారు. లేకుంటే తప్పుడు ఆరోపణలు చేసిన ఆయనపై చట్టపరంగా తగిన కఠిన చర్యలు తీసుకోవాలని తాహెర్ బిన్ హందన్ కోరారు.

భేటి బచావ్. భేటి పడావ్‌పై అవగాహన



మాట్లాడుతున్న డిడబ్ల్యువో రసూల్‌బి

నవతెలంగాణ-ఎడపల్లి

బేటి బచావో బేటి పడావో పై అవగాహన తప్పనిసరి అని డిడబ్ల్యువో కే.రసూల్‌బి అన్నారు. మహిళ శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ పరిధిలో మహిళా సాధికారత కేంద్ర ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో చిత్ర ప్రదర్శన ద్వారా బాల్యవివాహాలు, మహిళలపై హింస, అరాచకాలు, తప్పనిసరి వివాహ నమోదు చట్టంపై, లింగ వివక్షపై, టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎస్కే రసూల్ బి, మహిళ సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త పి.స్వప్న, పోలీస్ డిపార్ట్మెంట్, అధికారులు ఐసిడిఎస్ బోధన్ ప్రాజెక్ట్ ఎడపల్లి మండల పర్యవేక్షకురాలు విజయ రాణి, పంచాయతీ కార్యదర్శి సాయికుమార్, ఐకెపి డిపార్ట్మెంట్ కమ్యూనిటీ కోఆర్డినేటర్, నవనీత జిల్లా సాధికారత కేంద్రం సిబ్బంది పుష్ప, ఎడపల్లి ప్రభుత్వాసుపత్రి ఏఎన్ఎ గంగామణి, ఆశ వర్కర్ కవిత, అంగన్వాడీ టీచర్స్ శారద, ఎడపల్లి మండలం దుబ్బ తాండ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాలు

- అందజేసిన ఆర్థోపెడిక్ డాక్టర్



పుస్తకాల అందజేస్తున్న ఆర్థోపెడిక్ డాక్టర్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని గ్రామంలోని గ్రామీణ గ్రంథాలయానికి పదివేల విలువగల కోటి పరీక్షల పుస్తకాలను ఆర్థోపెడిక్ డాక్టర్ అందజేసినట్లు ఉపాధ్యాయుడు అంకం నరేష్ తెలిపారు. పడకల్ గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు (ఆర్థోపెడిక్ డాక్టర్) డాక్టర్ శంభు పడకల్ గ్రామీణ గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాలను అందజేశారు. వారికి గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు అంకం నరేష్, ఎల్మ శ్రీనివాస్, గ్రామ యువత తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పంటలకు నష్టపరిహారం అందించాలి

- శివ సాయి పటేల్. మాజీ ఏఎంసీ డైరెక్టర్

నవతెలంగాణ-బోధన్



పంటను పరిశీలిస్తున్న మాజీ ఏఎంసీ డైరెక్టర్

అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని బోధన్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శివ సాయి పటేల్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన సాలంపాడ్, కుమ్మన్‌పల్లి, కొప్పర్తిక్యాంప్. గ్రామాల్లో అకాల వర్షానికి నష్టపోయిన మొక్కజొన్న వరి పంటలను పరిశీలించారు. కొప్పర్తి క్యాంప్ గ్రామ శివారులో రైతు రాంబాబుకు చెందిన నేలకొరిగిన మొక్కజొన్న పంటను పరిశీలించి రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయల నష్టపరిహారాన్ని ప్రభుత్వం మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సాలూర మండలంలోని పలు గ్రామాల్లో దాదాపు 100 ఎకరాలలో పంట నష్టం వాటిలిందని ఆయన స్పష్టం చేశారు. వ్యవసాయ అధికారులు నామమాత్రపు సర్వేలు చేసి రైతులను నష్టాల ఊబిలోకి దించకుండా పారదర్శకంగా సర్వే చేసి నష్టపరిహారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయనవెంట మాజీ సర్పంచులు సుదర్శన్ పటేల్, శ్రీనివాసరావు, గంగాధర్, రైతులు శ్రీనివాస్ రెడ్డి, కిష్టా గౌడ్, రాజు, సాయి, సిరిగిరి రాజు తదితరులు ఉన్నారు.

గంగాగౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని గంగాగౌడ్ కుటుంబసభ్యులను బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. ఇటీవల గంగాగౌడ్ కోడలు మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమకుటుంబానికి కాంగ్రెస్‌పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి నాగభూషణ్‌రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ రమేష్ కుమార్, సాయిబాబాగౌడ్, అంతిరడ్డి రాజిరెడ్డి, ఎడపల్లి మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్, ఓబీసీ మండలాధ్యక్షుడు లచ్చేవార్ నితిన్, తదితరులు పాల్గొన్నారు.



టెట్ ఫీజును తగ్గించాలి

- డీఎస్సీ అభ్యర్థుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కమలాకర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన టెట్ ఫీజును వెంటనే తగ్గించాలని డీఎస్సీ అభ్యర్థుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కమలాకర్ బుధవారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) -2024కి ఫీజులను పెంచడం పేద నిరుద్యోగ అభ్యర్థులకు అన్యాయం చేయడమేనని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన టెట్ నోటిఫికేషన్ కు ఈనెల 27 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమవుతుందని, అయితే ఈసారి అప్లికేషన్ ఫీజులు భారీగా పెంచడంతో నిరుద్యోగుల పైన ఫీజు భారం మోపడమే అవుతుందని మండిపడ్డారు. టెట్ పరీక్ష ఫీజు 2021లో రూ.200, 2022లో రూ.300, గతేడాది 2 పేపర్లకు కలిపి రూ.400 ఫీజు నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుత నోటిఫికేషన్‌లో ఒక పేపర్‌కు దరఖాస్తు చేసుకుంటే రూ.వెయ్యి, రెండు పేపర్లకు రూ.2వేలు చెల్లించాల్సి వస్తుందని, ఒకేసారి ఫీజు పెంచడం కారణంగా అభ్యర్థులు అనేక రకాలుగా ఆర్థిక సమస్యలతో ఇబ్బందికి గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిరుద్యోగుల నుండి అప్లికేషన్ల పేరుతో భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేసే వైఖరి సరికాదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీల అమలుకు నోచుకోవు అనడానికి నిదర్శనం ఇదేనని పేర్కొన్నారు. పోటీ పరీక్షలకు ఎలాంటి అప్లికేషన్ ఫీజులు వసూలు చేయమని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అప్లికేషన్ల ఫీజు పేరుతో భారీగా వసూలు చేయడం నిరుద్యోగ యువతకు అన్యాయం చేయడమేనని తెలిపారు. ప్రజా ప్రభుత్వమంటే ఇదేనా అని కమలాకర్ ప్రశ్నించారు? ప్రజా ప్రభుత్వమంటే ఫీజులను పెంచడం, నిరుద్యోగులపై భారం మోపడమేనా? ఫీజులను 150-300 శాతం పెంచడమేనా? అన్నారు. టెట్ ఫీజుల పెంపుపై ప్రభుత్వం పునరాలోచించాలని, పెంచిన ఫీజులను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేదంటే నిరుద్యోగులను కూడగట్టుకుని ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని, నిరుద్యోగుల ఆగ్రహానికి గురికాక తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

డిచ్‌పల్లి: టెట్ అప్లికేషన్ ఫీజులను తగ్గించాలని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు శివ డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెట్ అప్లికేషన్ ఫీజులు భారీగా పెంచడం నిరుద్యోగులపైన భారం మోపడమే అవుతుందని మండిపడ్డారు. ఫీజులను తగ్గించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. నిరుద్యోగుల ఆగ్రహానికి గురికాక తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ కార్యదర్శి అమృత్,ఉపాధ్యక్షులు పావని, సింహాద్రి,తరుణ్ నాయకులు, మహర్షి, రాము, సమీర్,మోహన్, బాలాజ్, హర్ష, అక్షయ్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి తీర్చేందుకు బోరు

నవతెలంగాణ-మద్నూర్



మద్నూర్ మండల కేంద్రంలో తాగునీటి ఎద్దడి నివారణ కోసం ముందు జాగ్రత్తగా మండల కేంద్రంలోని ఎల్లమ్మ గల్లి బురుజు ప్రాంతంలో బోరు వేయించినట్టు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు ప్రభుత్వం చేపట్టడం పట్ల నాయకులు ఎల్లమ్మ గల్లి ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరాస్ సాయిలు, సంతోష్ మేస్త్రి రచ్చ కుశాల్ బండి లక్ష్మణ్ కర్ల సాయిలు సాయన్న వట్నాల్వార్ రమేష్ వట్నాలవార్ తదితరులు పాల్గొన్నారు.

3

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కామారెడ్డి

గురువారం | మార్చి 28, 2024 | www.navatelangana.com

బాధితులకు పరామర్శ

నవతెలంగాణ-జుక్కల్



బాధితులను పరామర్శిస్తున్న కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్

మండలంలోని ఖండేభల్లూర్ గ్రామంలో మారుతి వ్యక్తి ఇల్లు అగ్నిప్రమాదానికి గురై నిత్యావసర సరుకులు, వస్తువులు కాలి బూడిద అయ్యాయి. వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్ అస్పత్ వార్ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్ ఆదేశాల మేరకు సందర్శించి పరామర్శించారు. తన వ్యక్తిగతంగా వంటసామగ్రి అందజేశారు. ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ పరంగా సహాయసహకారం అందించే విధంగా అధికారులకు ఆదేశించే విధంగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

ఎన్నికల నియమావళి

పకడ్బందీగా అమలు చేయాలి

- పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా
- జిల్లా సరిహద్దుల్లో అక్రమ మద్యం, పిడిఎస్ రైస్, నగదు రవాణ జరగకుండా ప్రత్యేక నిఘాతో గస్తీ నిర్వహించాలి
- సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ సింధుశర్మ

నవతెలంగాణ-కామారెడ్డి



సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ

రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల సంఘం సూచనల ప్రకారం బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ సింధూశర్మ సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక వ్యక్తుల, రౌడీషీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలంతా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వారిలో భరోసా కల్పించే విధంగా పనిచేయాలని తెలిపారు. ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు లో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించి మాట్లాడారు.

గంజాయి అక్రమ రవాణా, క్రికెట్ బెట్టింగులు, జూదం, మట్కా అలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమ మద్యం, నగదు రవాణాను నిరోధించడంలో భాగంగా చెక్ పోస్ట్ లలో విధులు నిర్వర్తించే సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా పరిమితికి మించి నగదును రవాణా చేస్తూ పట్టుబడితే ఎన్నికల నియమావళి ప్రకారం కేసుల నమోదు చేయాలని తెలిపారు.

క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చేపట్టాలి

ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి (బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి సూచించారు.

విధులలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన పోలీసు అధికారులను, సిబ్బందిని గుర్తించి వారికి ఎస్పి ఈ సందర్భంగా అవార్డులు అందజేశారు. వారిలో 1. ఎన్. శ్రీనివాస్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిసిఎస్, 2. ఏ. తిరుపయ్య టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, 3. బి. సంతోష్ కుమార్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సదాశివనగర్, 4. ఎండి ఉస్మాన్ ఎస్సై సిసిఎస్ 5. సయ్యదుద్దీన్ కిషన్ సిసిఎస్ హెడ్ కానిస్టేబుళ్లు, 6. మైసయ్య, శ్రావణ్ కుమార్, రాజేంద్రకుమార్, గణపతి, రవి, శ్రీనివాస్, స్వామి సిసిఎస్ కానిస్టేబుళ్లు, 7. భద్రయ్య, ముఖేష్, శ్రీకాంత్, యోగేష్, మల్లేష్ ఏ ఆర్ హెడ్ కోటర్స్ కామారెడ్డి తదితరులకు అవార్డులు అందించి అభినందించారు.

ఈ సమావేశంలో డిఎస్పిలు నాగేశ్వరరావు, సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ జార్జ్ , డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ మురళి , సీఐలు , తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ తనిఖీ



మాట్లాడుతున్న అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామాగ్రి ఈవీఎంలను భద్రపరిచే ప్రాంతాన్ని జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోనీ జుక్కల్ నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి శ్రీనివాస్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎంలను ఎన్నికల సామాగ్రినీ ఎన్నికల సిబ్బందికి పంపిణీ చేసే ప్రాంతం పరిసరాలను పరిశీలించి ఏర్పాట్లపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మద్నూర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఆయన వెంట తహసిల్దార్ ఎం.డీ ముజిబ్, సర్వేయర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం



ఎస్సైని సన్మానిస్తున్న యూట్యూబ్ ఛానల్ టీం

నవతెలంగాణ-రామారెడ్డి

స్థానిక ఎస్సై కొండ విజయ్‌ను బుధవారం తెలంగాణ సమాజం యూట్యూబ్ ఛానల్ టీం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చాలు అందజేశారు. యూట్యూబ్ ఛానల్ లక్ష మంది సబ్‌స్క్రైబర్లను సంపాదించడంతో, ఛానల్ కు సిల్వర్ ప్లే బటన్ అవార్డు వచ్చిందని, అవార్డులను ఎస్సై ఓపెన్ చేసి టీమ్‌కు అందజేశారు. కార్యక్రమంలో టీం డైరెక్టర్ మాసూరి అనిల్ కుమార్, గాయకుడు సొంటెం సాయిలు, ఎడిటర్ దర్పి లింబాద్రి, కెమెరామెన్ జర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

- ఎంపిడివో శ్రీనివాస్



ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-జుక్కల్

ఉపాధి హామీ కూలీలందరికీ ప్రభుత్వ పరంగా అందిస్తున్న అన్ని సౌకర్యాలు అందించాలని జుక్కల్ ఎంపిడివో శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని దోస్పల్లి గ్రామంలో కొనసా గుతున్న ఉపాధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కూలీల మస్టర్ రోల్‌ను పరిశీలించారు. అనంతరం కూలీలతో మాట్లాడారు. వారికి అందుతున్న కూలీలు వివరాలను ఆరా తీశారు. కొలతల ప్రకారం పని చేస్తే కూలి గిట్టుబాటు అవుతుందని అన్నారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని ఉదయం తొందరగా ఆరు లోపు వచ్చి పనులు చేసి సేదతీరాలని సూచించారు. ఎంపిడీవో వెంట జీపీ కార్యదర్శి జాదవ్ మనోహర్ , కూలీలు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని లింగంపల్లి గ్రామంలో బుధవారం కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అద్యక్షులుగా సి.యచ్. లింగారావు, ఉపాద్యక్షుడు వై.మధుసుధన్, ప్రధాన కార్యదర్శి నంధం, కార్యదర్శి యన్.పురుషోత్తం, కోశాధికారి పి.చందర్ రావు, సోషల్ మీడియా కన్వీనర్‌గా యం.నవీన్, బి ,సి అధ్యక్షుడు బాస్కర్ రావు ఎస్సీ అధ్యక్షుడు జి.నర్సయ్యను ఎన్నుకున్నారు. అదే విధంగా యూత్ కమిటీ అధ్యక్షులుగా భాస్కర్, ఉపాధ్యక్షులుగా సి.యచ్ సంజీవులు, ప్రధాన కార్యదర్శిగా సి.యచ్.బి.యోగేష్ తదితరులను ఎన్నుకున్నారు.

ఉపాధి పనులు వినియోగించుకోవాలి

నవతెలంగాణ-దోమకొండ(బీబీపేట్)

ఉపాధి పనులను గ్రామీణ పేదలు వినియోగించుకోవాలని ఎంపీడీవో పూర్ణ చంద్రోదయ సూచించారు. బీబీపేట మండల కేంద్రంలోని ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని ఉపాధి కూలీలు ఉపాధి హామీ పథకంను సద్వినియోగం చేసుకోవాలని, నిబంధనల ప్రకారం ఉపాధి కూలీలను పని చేయాలనీ సూచించారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంత లలో నిరుపేదలకు పని కల్పించి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రజని, ఉపాధిహామి సిబ్బంది ఉన్నారు.

అంబేద్కర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులుగా బక్క వసంత



అధ్యక్షులు వసతం, ఉపాధ్యక్షులు మంజుల

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా అంబేద్కర్ సేవాసమితి ఇంటర్నేషనల్ ఎన్నికలను బుధవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులుగా బక్క వసంతను, జిల్లా ఉపాధ్యక్షులుగా మంజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, వారి నమ్మకాన్ని నిలబెడతామన్నారు.



వెంచర్‌లు.. మందుబాబులకు అడ్డాలు

నవతెలంగాణ-భిక్కనూర్

వెంచర్‌లు మందుబాబులకు అడ్డాలుగా నిలుస్తున్నాయి. మందుబాబులు రాత్రి వేళల్లో యథేచ్ఛగా మద్యం సేవిస్తున్నారు. పట్టణంలోని స్థానిక రేణుక మాత ఆలయ సమీపంలో ఉన్న వెంచర్‌లో మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి. విచ్చలవిడిగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని ఒకవైపు పోలీసులు హెచ్చరిస్తున్నా మందు బాబులు మాత్రం బహిరంగ ప్రదేశాల మద్యపాన నిషేధం మాత్రం ఆగడం లేదు. స్థానికంగా నివసిస్తున్న వారు ఉదయం లేవగానే తమ వాకిళ్లలో మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయని, రాత్రి సమయంలో మద్యం సేవిస్తున్న వారిని వెంచర్లలో తాగవద్దని తెలియజేస్తే దురుసుగా మాట్లాడి మద్యం మత్తులో ఎదురు తిరుగుతున్నారని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిపై నిఘా ఏర్పాటు చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.

పెండ్లికూతురికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని భవానిపేట గ్రామానికి చెంది న ఒడిచర్ల బాలమణి-ఎల్లయ్య దంపతులు నిరుపేదలు. వారి ఏకైక పుత్రిక స్వప్న వివాహం భాస్కర్‌తో లింగంపే ట మండలం సమీపంలోని జిఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహిం చారు. వారి కుటుంబానికి ప్రొఫెసర్ డాక్టర్ రామ్‌సింగ్ ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.



కార్మికుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించండి

- అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌ని కలిసిన కార్మికుల సంఘం నాయకులు



నవతెలంగాణ-కామారెడ్డి

భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బుధవారం జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి, పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా వారు లేబర్ కమిషనర్ కోటేశ్వరరావుతో మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సహకరించాలని కోరారు. అందుకు ఆయన స్పందిస్తూ పరిష్కారం కాని సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. కమిషనర్‌ను కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు కే.జగదీష్, ఉపాధ్యక్షులు సాయిబాబా, కోశాధికారి కే.ఈశ్వర్, రాజు తదితరులు ఉన్నారు.

బీజేపీ ఎలక్ట్రోరల్ బాండ్ పథకం రాజ్యాంగ విరుద్ధం

నవతెలంగాణ-కామారెడ్డి



మాట్లాడుతున్న టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామ్ చందర్‌గౌడ్

బీజేపీ తీసుకొచ్చిన ఎలక్ట్రోరల్ బాండ్ పథకం రాజ్యాంగ విరుద్ధమని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామ్ చందర్ గౌడ్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇటీవల బిజెపి ఎలక్టోరల్ బాండ్ పథకాన్ని రాజ్యాంగ విరుద్ధమని ఆ ఎలక్టోరల్ బాండ్లను నిషేధించినట్టు గుర్తుచేశారు. ఎన్నికల్లో నల్లధనానికి వ్యతిరేకంగా నిర్ణయాత్మక చర్యగా ఈ నిర్ణయాన్ని దేశం మొత్తం స్వాగతించిందని, ఎలక్టోరల్ బాండ్ పథకం ప్రాథమిక లబ్ధిదారుగా ఉన్న అధికార బిజెపి, సుప్రీం కోర్టు నిర్ణయం ద్వారా ఇబ్బందులను ఎదుర్కొంటుందన్నారు. 2017 లో పథకం ప్రవేశపెట్టినప్పటి బిజెపి ఒక్కటే 26,566 వేల కోట్లను అందుకుందని, ఇది మొత్తం ఎలక్టోరల్ బాండ్లలో 55 శాంతంగా ఉందన్నారు. బాండ్లు ఇచ్చిన వారి వివరాలు వెల్లడించకుండా ఎస్‌బీఐపై మోడీ ఒత్తిడి తీసుకొస్తున్నారని, బిజెపి ఆర్థిక అవకతవ కలను, నల్లధనం మూలాన్ని దాచిపెట్టేందుకు ఎస్‌బీఐని ఉపయోగించుకుంటున్నారని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ఎలక్షన్ నోటిఫికేషన్‌కు ముందు ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకి చెందిన 11 బ్యాంక్ అకౌంట్‌లను ఫ్రీజ్ చేయడం ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, పట్టణ యువజన అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కారంగుల అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

- తహసీల్దార్ ఎమ్‌డీ ముజీబ్

నవతెలంగాణ-మద్నూర్



5కె రన్‌లో పాల్గొన్న తహసీల్దార్

లోక్‌సభ ఎన్నికలలో ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మద్నూర్ మండల తహసీల్దార్ ఎండి ముజీబ్ ఓటర్లకు పిలుపునిచ్చారు. బుధవారం కామారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎస్విఈఈ పి202 సిస్టమెటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రాన్ పార్టిసిపేషన్ ఓటర్‌లను చైతన్యం చేస్తూ ఎన్నికలలో ఓటర్‌లను భాగస్వామ్యం చేయడానికి ఉద్దేశించిన కార్యక్రమంలో భాగంగా మద్నూర్ మండల తహసీల్దార్ కార్యాలయం నుంచి మద్నూర్ బస్టాండు వరకు 5కె రన్‌లో భాగంగా బస్టాండ్ వద్ద మెయిన్ రోడ్డు మీద మానవహారంతో ఓటు హక్కును వినియోగించుకోవాలని నినాదించారు. అక్కడి నుంచి మార్కెట్ ఏరియా మీదుగా గాంధీ చౌక్ వెళ్లి అక్కడ మానవహారం చేసిన అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ.. ఓటర్‌లు చైతన్య వంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మద్నూర్ మండల ఎంపివో వెంకట నర్సయ్య ఎలక్షన్ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ విజయ్, గిర్దావార్ శంకర్, జూనియర్ అసిస్టెంట్ శేఖర్, రవి, మండలంలోని వివిధ గ్రామాల కార్యదర్శులు, మండల రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ చేయాలని సొసైటీ తీర్మానం

నవతెలంగాణ-భిక్కనూర్



మాట్లాడుతున్న సింగిల్ విండో సొసైటీ సభ్యులు

రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చెయ్యాలని మండలంలోని తిప్పాపూర్ సింగిల్ విండో సొసైటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. బుధవారం స్థానిక రైతు వేదికలో నిర్వహించిన సింగిల్ విండో సొసైటీ మహాజనసభలో సొసైటీ డైరెక్టర్లు రైతులు పలు తీర్మానాలు చేశారు. సొసైటీలో సభ్యత్వం ఉన్న రైతులు మరణిస్తే వారికి జనతా బీమా కింద కేవలం లక్ష రూపాయలు మాత్రమే వస్తున్నాయని, వాటిని రెండున్నర లక్షలకు చేయాలని, అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల చొప్పున నష్టపరిహారాన్ని చెల్లించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రత్నం, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దాయారి సాయి రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ స్వామి, మాజీ సొసైటీ చైర్మన్ నర్సారెడ్డి, సొసైటీ డైరెక్టర్లు, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులకు సన్మానం

నవతెలంగాణ-లింగంపేట్



సన్మానించిన పలువురు

నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ మండల అధ్యక్ష, కార్యదర్శులను లింగంపేట్ మండల ఆర్ఎంపి డాక్టర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. లింగంపేట్ మండల అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్‌ను, మండల యూత్ అధ్యక్షులు సుప్పాల రాజు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, లింగంపేట్ టౌన్ ప్రెసిడెంట్ ప్రసాద్ గౌడ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు నార గౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో అత్యవసర సమయంలో ఆర్ఎంపీల ప్రథమ చికిత్స సేవలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి అసోసియేషన్ సభ్యులు భీమ్ రాజ, రాజేందర్, రషీద్, ముబిన్, భాస్కర్, చంద్రశేఖర్, రాజు తదితరులు ఉన్నారు.

సామాజిక శాస్త్ర బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా వీరభద్రం

నవతెలంగాణ-భిక్కనూర్



నియమక పత్రాన్ని అందుకుంటున్న వీరభద్రం

మండలంలోని తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణ సామాజిక శాస్త్ర విభాగపు బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా, సోషల్ వర్క్ విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వీరభద్రం నియమితులయ్యారు. బుధవారం ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్ నియామక పత్రాన్ని వీరభద్రంకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వీరభద్రం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సామాజిక శాస్త్రం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా నియమించినందుకు ఇంచార్జ్ వీసి వెంకటేశంకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరికి, ప్రిన్సిపాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ డా.యాలాద్రి, అధ్యాపకులు డా.నారాయణ పాల్గొన్నారు.

సెలబ్రిటీ శ్రీముఖి సందడి



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
ప్రముఖ నటి, యాంకర్ శ్రీముఖి నిజామాబాద్ నగరంలో ఏర్పాటుచేసిన మల్టీబ్రాండ్ రిటైల్ మొబైల్ షాప్ సెల్‌బే షోరూమ్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. ఆమె చూసేందుకు, సెల్ఫీ దిగేందుకు అభిమానులు పోటీపడ్డారు. ఫోన్లలో ఆమె ఫొటోలను బంధించారు. రాములమ్మ పాటకు డ్యాన్స్ చేశారు. నగరంలో తాను స్కూల్, కాలేజీ సమయంలో తిరిగిన రోజులను, ఆసమయంలో తిన్న బిర్యాని గురించి గుర్తుచేసుకున్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న బోధన్ ఎమ్మెల్యే


వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-రెంజల్
మండల కేంద్రమైన రెంజల్ గ్రామంలో కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ లోక కృష్ణ వివాహ మహోత్సవానికి బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి నాగభూషణం రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ సాయి రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ ఎంఎస్ రమేష్ కుమార్, మాజీ ఎంపీటీసీ కవిత, అంతిరెడ్డి రాజిరెడ్డి, ధనుంజయ్, సాయిబాబా గౌడ్, బి.రవి, ఎమ్మెల్ రాజు, ఇందిరా రెడ్డి, నర్సయ్య, హైమద్ చౌదరి, కురుమే శ్రీనివాస్, లచ్చే వార్ నితిన్, సాయ గౌడ్, కార్తీక్ యాదవ్, గైన కిరణ్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

నారాయణ విద్యార్థికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్

- తన్వీష్‌ను అభినందించిన కలెక్టర్


ఇండియన్ బుక్ ఆప్ రికార్డును అందుకుంటున్న విద్యార్థి తన్వీష్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ
చిన్న వయసులో ఇండయన్ బుక్ ఆఫ్ రికార్డు సాధించడం అభినందనీయమని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్వి దుర్గాప్రసాద్ అన్నారు. నిజామాబాద్ నగరానికి చెందిన నారాయణ పాఠశాల విద్యార్థి తన్వీష్ ను జిల్లా కలెక్టర్, డిఈవో బుధవారం అభినందించారు. వారి చేతుల మీదుగా ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డును అందజేశారు. సుభాష్ నగర్లోని నారాయణ పాఠశాలకు చెందిన తన్వీష్ 1వ. తరగతి విద్యార్థి 28 రాష్ట్రాల రాజధానులు, ఖండాలు, వర్గమూలాలు (స్క్వేర్ రూట్), జాతీయ చిహ్నాలు, గాయత్రిమంత్రం, గణితంలో ఎక్కాలను చదవడం ద్వారానే ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో నారాయణ పాఠశాల తెలంగాణ జెడి గోపాల్ రెడ్డి, ఏజీఎం శివాజీపాటల్, ప్రిన్సిపల్ జ్యోత్స్న, విద్యార్థి తల్లిదండ్రులు వెంకటేష్, సమ్మరా, పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సజ్జ,నువ్వులు, వరి పంటలను పరిశీలన


పంలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

నవతెలంగాణ-ఏర్గట్ల
మండలంలోని గుమ్మిర్యాల్ గ్రామంలో బుధవారం మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ సజ్జ, నువ్వులు, వరి పంటలను పరిశీలించారు. సజ్జ పంటలో కత్తెర పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని అన్నారు. నువ్వుల పంటలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల రసం పీల్చే పురుగు ఆశించిందన్నారు. ఆకుముడత, కాయతొలిచే పురుగు కూడా ఎక్కువగా ఉందని తెలిపారు. వరి పంటలో ప్రస్తుతం సుడిదోమ, కంకినల్లి ఎక్కువగా ఆశించే అవకాశం ఉందని అన్నారు. వీటి నివారణకు రైతులు సంబంధిత మందులను వాడి నివారించుకోవచ్చని, సలహాలకు, సూచనలకు తమను ఫోన్ ద్వారా గాని, నేరుగా గాని సంప్రదిస్తే నివారణ చర్యలు సూచిస్తామని తెలిపారు. పంటల పరిశీలనలో భాగంగా ఏఈఓ సాయి సచిన్, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి స్వల్ప గాయాలు


ఘటనా స్థలంలో గుమిగూడిన ప్రయాణికులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి
మండలంలోని బర్దిపూర్ గ్రామ శివారులోని అమృత గార్డెన్ ఎదుట రాంగ్ రూటుతో వచ్చిన ఒక కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనగా, బైక్‌పై వెళ్తున్న ముగ్గురు కిందపడిపోవడంతో స్వల్పంగా గాయపడ్డారు. వీరు కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలానికి చెందిన సుమస్, బాలరాజ్, గంగరాజుగా గుర్తించారు. వీరు పెళ్లి పత్రికలను పంచడానికి గాను రామారెడ్డి నుంచి నిజామాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మొదట కారు, బైక్ ఢీకొన్న ప్రమాదం వద్ద ఆగిన మరో కారును వెనుక నుంచి వస్తున్న ఆటో ఢీకొనడంతో ఇరువురు స్వల్పంగా గాయపడ్డారు. దిచక్ర వాహనంపై వెళ్తున్నవారు గాయపడగా 108 అంబులెన్స్‌లో చికిత్సకోసం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే తనిఖీ పోలీసు సిబ్బంది వచ్చి సహాయ చర్యలు చేపట్టారు.

ప్రతి సభ్యురాలిని లక్షాధికారి చేయాలి

ఏపిఎం రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి


మాట్లాడుతున్న ఏపీఎం రవీందర్

ప్రతి సభ్యురాలిని లక్షాధికారిని చేయాలని ఐకెపి ఎపిఎం రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో మండల మహిళా సమైక్య సమావేశం జిల్లా సమైక్య కార్యదర్శి వనిత అధ్యక్షతన నిర్వహించారు. గ్రామ సంఘాల అభివృద్ధి గురించి సమీక్ష నిర్వహించారు. గ్రామ సంఘం రుణాలు, చిన్న సంఘం రుణాలు, బ్యాంకు రుణాలు, స్త్రీనిధి రుణాలు వినియోగించుకుని ప్రతి ఒక్కరూ లక్షాధికారి కావాలని ఏపిఎం రవీందర్‌రెడ్డి సూచించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు, అన్ని గ్రామాల నుంచి వచ్చిన గ్రామ సంఘం అధ్యక్షులు, డిఎంజి జనార్దన్, కమిటీ కోఆర్డినేటర్లు, మండల సమైక్య సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బోడ అనిల్


జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

నూతన విద్యావిధానం రద్దుచేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోడ అనిల్
- ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ నగర 15వ మహాసభలు

నవతెలంగాణ-కంఠేశ్వర్
భారత విద్యార్థి ఫెడరేషన్ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో నగర 15వ మహాసభలు బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోడ అనిల్ హాజరై మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ నగర కమిటీగా రెండు సంవత్సరాల కాలంలో చేసిన ఉద్యమాన్ని సమీక్షించుకొని, భవిష్యత్తు కర్తవ్యాలను ఈ మహాసభ వేదికగా నిర్ణయించుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగాన్ని అశాస్త్రీయ ఆలోచనల వైపు తీసుకెళ్లే రకంగా ఉన్న నూతన జాతీయ విద్యావిధానం-2020ని రద్దు చేయాలని తీర్మానం చేశామన్నారు. నూతనంగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ నగరంలోని హాస్టళ్లు, స్కూళ్లు, కాలేజీల నుండి 50 మంది ప్రతినిధులతో ఈ మహాసభ నిర్వహించుకోవడం జరిగిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలన్నారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి పోషమైన మహేష్, అధ్యక్షులు విశాల్, ఆఫీస్ బేరర్స్ వేణు, గణేష్, సందీప్, నగర నాయకులు అన్వేష్, కార్తీక్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

ఇండియా ఓపెన్ అథ్లెటిక్స్‌లో తెలంగాణాకు నాలుగు పతకాలు

నవతెలంగాణ-(వేల్పూర్) ఆర్మూర్
కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో రెండు రోజుల పాటు జరిగిన ఆరో ఇండియా ఓపెన్ అథ్లెటిక్స్ పోటీల్లో తెలంగాణ జట్టు నాలుగు పతకాలు సాధించాయని టీమ్ మేనేజర్ వేల్పూర్ మండలం జాన్కంపేట గ్రామ వాసి తలారి సంజీవయ్య తెలిపారు. బంగారు, రజతం, కాంస్యం రెండు పతకాలు వచ్చాయని అన్నారు. ఇండియాతో పాటు ఇతర దేశాల క్రీడాకారులు పాల్గొన్నట్టు ఆయన తెలిపారు. జూన్‌లో జరగబోయే ఒలంపిక్ టోర్నికి తమ క్రీడాకారులు సెలెక్ట్ అయ్యారని అన్నారు. సంజీవయ్య సారథ్యంలో నాలుగు మెడల్స్ రావడంతో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపా ధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగం అశోక్ హర్షం వ్యక్తం చేశారు.

యువతరం భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

నవతెలంగాణ-సిరికొండ
యువతరం కామ్రేడ్ భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)రాష్ట్ర నాయకులు పిట్ల రామకృష్ణ పిలుపునిచ్చారు. సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా), ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రావుట్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి మండలంలోని రావుట్ల గ్రామంలో భగత్ సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతి వారోత్సవాల్లో భాగంగా వర్ధంతిని నిర్వహించారు. గ్రామంలో యువకులు, మహిళలతో కమాన్ నుండి గ్రామ పంచాయతీ వరకు ప్రధాన రోడ్డు వెంట కాగడాల ప్రదర్శన నిర్వహించారు. గ్రామ పంచాయతీ వద్ద జరిగిన సభలో సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ (ప్రజాపంథా) మండల నాయకులు రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. భగత్ సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్‌లు బ్రిటిష్ ప్రభుత్వ నిరంకుశ పాలన నుంచి భారతదేశం విముక్తి చెందాలని అతి చిన్న వయసులోనే దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మేధావులని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అప్రజాస్వామికంగా, నిరంకుశంగా పరిపాలన కొనసాగిస్తుందని దీనికి వ్యతిరేకంగా నేటి యువతరం భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని తెలిపారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని , ప్రపంచ బ్యాంకుల్లో మూలుగుతున్న నల్లధనాన్ని బయటకు తీసి ప్రతి పౌరుడికి 15 లక్షలు తమ అకౌంట్లో జమ చేస్తామని మోసపూరిత వాగ్దానాలు చేస్తూ అధికారంలోకి వచ్చిందని అన్నారు. తిరిగి రానున్న పార్లమెంటు ఎన్నికలలో రాముడి పేరుతో హిందుత్వవాదంతో అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను, ఫాసిస్టు ధోరణులను అమలుచేస్తూ ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలపై దాడులు తీవ్రతరం చేస్తుందని అన్నారు. ప్రజాస్వామిక వాదులు, మేధావులపై, ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తుందని, దీనికి వ్యతిరేకంగా రానున్న పార్లమెంటు ఎన్నికలలో బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు గోదావరి, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రమేష్, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు అనిస్ మాట్లాడారు. సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) డివిజన్ నాయకులు దామోదర్, సాయరెడ్డి, లింబాద్రి, కిషోర్, పీవోడబ్ల్యూ డివిజన్ అధ్యక్షురాలు రమ, మండల నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రామకృష్ణ

ఆకట్టుకున్న బాల భగత్ సింగ్ వేశాధారణ
కార్యక్రమంలో బాలుడు విశ్వక్ సేనా వేసిన భగత్ సింగ్ వేశాధారణ, చిన్నపిల్లలు ర్యాలీ ముందు నడవడం కాగడాల ప్రదర్శనలో ఎంతో ఆకట్టుకుంది. చిన్నారి వీర ప్రణవి భగత్ సింగ్ అమరత్వంపై పాడిన గేయాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఫోన్ల చోరీకేసులో 8 నెలల జైలు శిక్ష

నవతెలంగాణ-కంఠేశ్వర్
నిజామాబాదు రైల్వే జంక్షన్ పరిధిలో నడుస్తున్న రైళ్లలో మొబైల్ ఫోన్లను దొంగలించిన నిందుతులకు 08 నెలలు జైలు శిక్ష విధిస్తు రెండో రైల్వే మెట్రోపాలిటన్ కోర్ట్ (సికింద్రాబాద్) న్యాయమూర్తి గౌస్ పాషా బుధవారం తీర్పునిచ్చారు. కామారెడ్డి జిల్లాకు చెందిన జూలు శ్రీకాంత్ నిజామాబాద్ జిల్లాకు చెందిన గజం సత్యం కలిసి కామారెడ్డి నుండి నిజామాబాద్ మధ్యలో నడుస్తున్న రైళ్లలో 09 సెల్ ఫోన్లు దొంగలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు జిఆర్‌పి నిజామాబాద్ ఎస్సై సాయిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నిందితులను పట్టుకొని సికింద్రాబాద్ రైల్వే మెట్రోపాలిటన్ కోర్ట్‌లో హాజరు పరిచినట్టు తెలిపారు. కేసులను పరిశీలించిన న్యాయమూర్తి గౌస్‌పాష నిందితులపై నేరం రుజువు కావడంతో 08 నెలలు జైలు శిక్ష విధిస్తు తీర్పు వెల్లడించారు.

బీపీఎడ్ పరీక్షలు ప్రశాంతం

నవతెలంగాణ-డిచ్‌పల్లి
తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో బీపీఎడ్ మొదటి, మూడవ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు రెండవ రోజు ప్రశాంతంగా జరిగాయి. ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెంటర్‌లో బుధవారం జరిగిన పరీక్షకు మొత్తం 81 మంది విద్యార్థులకు గాను 77 మంది విద్యార్థులు హాజరయ్యార. నలుగురు గైర్హాజరయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఘంటా చంద్రశేఖర్ తెలిపారు.

చదువులోనే కాదు.. క్రీడల్లోనూ ముందుండాలి

- సీనియర్ ప్రొఫెసర్ పి.కనకయ్య


క్రీడలను ప్రారంభిస్తున్న ప్రొఫెసర్ కనకయ్య

నవతెలంగాణ-డిచ్‌పల్లి
విద్యార్థులు చదువులోనే కాదు.. క్రీడల్లో కూడా ముందుండాలని సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ పి. కనకయ్య అన్నారు. రెండో రోజు తెలంగాణ యూనివర్సిటీలో ఎన్ఎస్‌యుఐ 53వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నిర్వహిస్తున్న క్రీడలను ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ పి కనకయ్య హాజరై క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. యూనివర్సిటీలో క్రీడలు ఆడడం ద్వారా విద్యార్థుల్లో పోటీ తత్వం తట్టుకునే శక్తి పెరుగుతుందన్నారు. యూనివర్సిటీలో నిరంతరం నిష్పక్షపాతంగా విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా ఎన్ఎస్ యుఐ ముందుండి పోరాడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ యుఐ యూనివర్సిటీ అధ్యక్షుడు కొమిర శ్రీశైలం, ఉపాధ్యక్షులు సి.మహేష్, ప్రధాన కార్యదర్శులు రాజేందర్, భానోత్ సాగర్ నాయక్, శ్రీకాంత్ కురుమ, నవీన్ కుమార్, నిరంజన్, విజయ్ కుమార్, అశ్విన్, అభినయ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ తీసుకొద్దాం

- రేవంత్ రెడ్డి కట్టిన ముడుపును విడిపిస్తాం
- కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఏర్గట్ల
రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికల కంటే ఎక్కువగా గ్రామంలో మెజారిటీ తీసుకువద్దామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శివన్నోళ్ళ శివ కుమార్ అన్నారు. మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ సమావేశాన్ని గ్రామ అధ్యక్షులు రేండ్ల రాజారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో ఏర్గట్ల సెంటిమెంట్‌లో భాగంగా ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్గట్లకు వచ్చి సంవత్సరం గడిచిన సందర్భంగా సమావేశాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. ఆయన గ్రామంలో కట్టిన ముడుపును తీసుకువెళ్ళి విడిపిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి అయ్యిందని, ఎన్నికల్లో పార్టీ ఇచ్చిన వాగ్దానాలను అమలు దిశగా తీసుకు వెళ్తుందని అన్నారు. గ్రామంలో కావలసిన పనులకు నిధులు తీసుకువచ్చి కలిసికట్టుగా గ్రామాభివృద్ధికి పాటుపడుదామని అన్నారు. అర్హులైన గ్రామ ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషిచేద్దామని చెప్పారు. సమావేశంలో డీసీసీ డెలిగేట్ గడ్డం జీవన్, కిసాన్ ఖేత్ మండలాధ్యక్షులు ముస్కు మోహన్ రెడ్డి, నాయకులు రొక్కెడ సంజీవ్,బద్దం లింగారెడ్డి, మునిరోద్దీన్, ఇంద్ర సేనా రెడ్డి, బొర్రన్న, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న శివకుమార్

ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం

ఎంపిడిఓ రవీందర్



చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-డిచ్‌పల్లి
మండల కేంద్రంలోని నడ్పల్లి మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రన్ని బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేజర్ గ్రామ పంచాయతీ, గ్రేడ్ వన్ కార్యదర్శి నిట్టు కిషన్ రావు గత కొన్నేళ్లుగా గ్రామపంచాయతీ ముందర వచ్చిపోయే ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా ఫిల్టర్ నీళ్లు ఉంచి చల్లగా అయిన తర్వాత ప్రజలకు తగించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎం పి ఓ శ్రీనివాస్ గౌడ్, అసిస్టెంట్ లేబర్ అధికారి నరేందర్ రాజు,రజత్, రాము, సంతోష్ తో పాటు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ముందు ఏడుగురి బైండోవర్


మాట్లాడుతున్న ఎస్ఐ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి
ఇసుక తరలింపునకు అనుమతులు మంజూరు చేసే అధికారం ప్రభుత్వానికి మాత్రమే ఉందని తహసీల్దార్ కిరణ్మయి అన్నారు. బుధవారం ఏడుగురిని తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. మండలంలోని మనోహరాబాద్ గ్రామానికి చెందిన కొందరు పెద్దమనుషులు గ్రామ శివారులోగల వాగులోని ఇసుకను అక్రమంగా రవాణా చేయుటకు వేలం పాట ద్వారా డబ్బులు వసూలు చేసి సహాయపడుతున్నారని తెలిసి ఏడుగురిని తహసీల్దార్ ముందు హాజరుపరిచారు. ఇంకోసారి ఇలాంటివి చేస్తే ఒక్కొక్కరి వద్ద 5లక్షలు జరిమానా విధిస్తారని తెలిపారు. ఇసుక తరలింపు కొరకు అనుమతులు మంజూరు చేసే అధికారం ప్రభుత్వానికి మాత్రమే ఉంటుందన్నారు. గ్రామాల్లో ఇతర వ్యక్తులు ఎవరైనా ఇసుక తీయటానికి డబ్బులు వసూలు చేసే అధికారం ఎవరికి లేదని, ఒక వేళ... ఎవరైనా చట్ట వ్యతిరేకంగా అలా చేస్తే చట్ట ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బీజేపీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-కోటగిరి
పార్ల మెంట్ ఎన్నికల హడావుడి మండల కేంద్రంలో ప్రారంభమైంది బుధ వారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణ కోటగిరి మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. జహీ రాబాద్ నియోజక వర్గ బిజెపి అభ్యర్థి బేబీ పాటిల్‌కు అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే అరుణతార,, బిజెపి నాయకులు బేబీ పాటిల్ తమ్ముడు ఎంబి పాటిల్, రాష్ట్ర నాయకులు పటేల్ ప్రసాద్, నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు దొరబాబు, బాన్సువాడ నియోజకవర్గం కో కన్వీనర్ గాండ్ల శ్రీనివాస్, మా శెట్టి

5

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

గురువారం | మార్చి 28, 2024 | www.navatelangana.com

రైలుకింద పడి ఇద్దరు ఆత్మహత్య

బాసరలో రైల్వే స్టేషన్ సమీపంలోఘటన

ప్రేమ విఫలమే అని భావిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-కంటేశ్వర్/నవీపేట్

నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన యువతి, యువకుడు బాసరలో వద్ద రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డారు. బుధవారం రాత్రి 9.30 గంటల సమయంలో నాగర్‌సోల్-నర్సాపూర్ రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ప్రేమ విఫలమై బలవన్మరణానికి పాల్పడినట్టు పోలీసులు భావిస్తునారు. అనుమానాస్పద స్థితిలో రైల్వే ట్రాక్‌పై మృతదేహాలు కనిపించాయి. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రముఖ కాలేజీకి చెందిన విద్యార్థినిగా యువతిని గుర్తించినట్టు రైల్వే పోలీసులు తెలిపారు. అయితే అమ్మాయితో ఉన్న వ్యక్తి వివరాలు ఇంకా ఇప్పటికి తెలియరాలేదు. ఆత్మహత్య కు గల కారణాలపై నిజామాబాద్ బాసర్ రైల్వే పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని ఎస్ఐ సాయిరెడ్డి తెలిపారు.

ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

- ఎస్పీ డా. జి.జానకి షర్మిల

నవతెలంగాణ-నిర్మల్

ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని ఎస్పీ డా. జి.జానకి షర్మిల ఆదేశించారు. బుధవారం సొన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేస రికార్డులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని ఆదేశించారు. మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామస్తులకు తెలియజేశాలన్నారు. ఆర్థిక, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం రిసెప్షన్, టెక్నికల్ రూంలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. పోలీస్ సిబ్బంది విధులు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సొన్ ఎస్సై సంతోషం రవీందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి కుండలకు భలే ఆదరణ

- కుండల వైపు మొగ్గు చూపుతున్న జనాలు
- ప్రభుత్వం గుర్తించాలని కుమ్మరుల వేడుకోలు

నవతెలంగాణ-నిజామాబాద్

ఎండకాలం వచ్చిందంటే చాలు.. రంజన్లు, కుండలు ఎక్కడ అమ్ముతున్నారో తెలుసుకొని మరీ కొనుగోళు చేస్తున్నారు. ఎందుకంటే రంజన్ నీళ్ల తాగితే ఆ మజాయే వేరు. పేదోడి ఫ్రిజ్ అని చెప్పుకునే వీటికి మంచి డిమాండ్ ఉంది. నీటిని చల్లగా ఉంచడంతో పాటు చూడటానికి కూడా అందంగా ఉండడంతో వీటికి మంచి ఆదరణ లభిస్తుంది. మట్టితో తయారు చేస్తారు కనుక ఇందులోని నీటిలో ఔషద గుణాలుంటాయి. ఇది ఆరోగ్యానికి చాలా మంచిదని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. దీని తయారీలో నాణ్యత కలిగిన బంకమట్టిని సేకరించి పొడిగా కలుపుతారు. నీళ్లతో తడిపిన మిశ్రమాన్ని అలాగే కొద్ది రోజుల పాటు ఉంచుతారు. తర్వాత గుర్రపు లద్ది కలిపి రంజన్లను చేతితో తయారు చేసి ఆరబెడుతారు. అలా ఓ క్రమపద్ధతిలో పేర్చి మంటల్లో కాలుస్తారు. బహిరంగ మార్కెట్లో రూ.130 నుంచి రూ.300 వరకు సైజును బట్టి రేట్లు ఉన్నాయి.

మన కుండాలకు ఇతర ప్రాంతాల్లో డిమాండ్..

నిజామాబాద్ జిల్లాలో ఆదిలాబాద్ నుంచి తీసుకొచ్చే రంజన్‌లకు డిమాండ్ నెలకొంది. ఆదిలాబాద్‌రూరల్ మండలం బంగారుగూడ, ఆదిలాబాద్ పట్టణంలోని కొత్త, పాత కుమ్మరివాడ, ఉట్నూర్ సమీపంలోని కుమ్మరికుంట, సిరికొండ, బేల, తదితర ప్రాంతాల్లో వేసవి కాలంలో కుమ్మరులు రంజన్లు, కుండలు తయారు చేస్తారు. అక్కడ తయారు చేస్తున్న రంజన్లు, కుండలు నిజామాబాద్‌తో పాటు ప్రముఖ నగరాలకు కూడా తీసుకెళ్తారు.

ఆరోగ్యపరంగా మట్టికుండలే మేలు

మట్టితో తయారు చేసే రంజన్లలోని నీళ్ల తాగేందుకు పేదలతో పాటు వైద్య పరిజ్ఞానం ఉన్న ప్రతి ఒక్కరూ వేసవిలో మట్టికుండల్లోని, రంజన్లలోని నీటిని తాగేందుకే ఆసక్తి కనబరుస్తారు. మట్టితో తయారు చేసిన కుండలు, రంజన్లలోని నీళ్లను తాగితే ఆరోగ్యపరంగా మంచి ఫలితాలు ఉంటాయని వైద్యులు సూచిస్తున్నారు. అయితే ప్రభుత్వాలు చేతువృత్తుల వారిని ఆదుకోవడంలో విఫలం చెందుతున్నాయని కుమ్మరి కులస్తులు వాపోతున్నారు.

కష్టమైన ఇష్టంగా చేస్తూ వృత్తిని కాపాడుతున్నాం..

ఇదిలా ఉంటే ఏండ్లుగా రంజన్లను తయారు చేస్తున్న తమను ప్రభుత్వాలు గుర్తించడం లేదని పలువురు కుమ్మరీ కులస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తయారీ సమయంలో నడుము వంగిపోతుందన్నారు. పెరిగిన ధరలతో వృత్తిని కొనసాగించలేక పోతున్నామన్నారు. వృత్తిని కాపాడాలనే లక్ష్యంతోనే ఎంత భారమైన రంజన్లను తయారు చేస్తున్నామన్నారు. దేశ వ్యాప్తంగా రంజన్లకు పెట్టింది పేరని, కానీ ఇక్కడి కుమ్మరులను మాత్రం ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.





ఈఎస్ఐ బెనిఫిట్స్ ఉపయోగించుకోవాలి

బ్రాంచ్ మేనేజర్‌రమేష్



మాట్లాడుతున్న ఈఎస్ఐ బ్రాంచ్ మేనేజర్ రమేష్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఈఎస్ఐ పథకంలో నగదు, వైద్య ప్రయోజనాలు పైన బుధవారం నిజామాబాద్‌లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఈఎస్ఐ బ్రాంచ్ మేనేజర్ రమేష్ ఇందుర్ మాట్లాడుతూ పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు ఇఎస్ఐ పథకాలపై, వైద్య ప్రయోజనాలపై వివరించారు. కేవలం వైద్యమే కాకుండా నగదు ప్రయోజనాలు సిక్‌నెస్ బెన్‌ఫిట్, మెటర్నిటీ బెనిఫిట్, యాక్సిడెంట్ బెన్‌ఫిట్, కోవిడ్ –19 రీలీఫ్ స్కీం గురించి వివరించారు. ఆధార్ సిడింగ్‌పై అవగాహన కల్పించారు. కార్యాక్రమంలో ఇందూర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అసిస్టెంట్ డైరెక్టర్ సంతోష్, ఈపిఎఫ్ఓ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ రాఘవేందర్ పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

- అంగన్వాడీలో పోషణ మాసం



ప్రతిజ్ఞ చేస్తున్న గర్భిణులు, చిన్నారుల తల్లులు, అంగన్‌వాడీ సిబ్బంది

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ గాంధీనగర్‌లోగల అంగన్వాడి కేంద్రంలో బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని సూపర్వైజర్ రాధిక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తహీనతతో ఉన్న గర్భవతులు ప్రతి ఒక్కరు అంగన్వాడి సెంటర్‌లో వచ్చి వివరాలు నమోదు చేసుకొని అంగన్వాడి కేంద్రంలోనే పౌష్టికాహారం తినాలని సూచించారు. చిన్నారుల తల్లులు వారి ఇండ్లలో పెరటి తోట పెంచుకోవాలని, దాంతో ఎప్పటికప్పుడు తాజా కూరగాయలు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండడానికి ఆస్కారం ఉందని అన్నారు. అలాగే ఆహారంలో భాగంగా చిరుధాన్యాలు తీసుకోవడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ లక్ష్మీ, విక్టోరియా రాణి, శేషమ్మ , పుష్ప, శ్యామల, హాజీరా, అర్చన, సరోజ పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్ పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన వన్నెల్ దేవి లావణ్య



పెళ్లివేడుకలో పాల్గొన్నమున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ చైర్ పర్సన్‌గా వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ,కౌన్సిలర్లు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

కౌన్సిలర్ వివాహ వేడుకలకు హాజరైన నాయకులు..

పట్టణంలోని క్షత్రియ కళ్యాణ మండపంలో బుధవారం కౌన్సిలర్ సాయికుమార్ వివాహ వేడుకలకు నూతన మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, కౌన్సిలర్లు, న్యాయవాది గటాడి ఆనంద్ తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో కౌన్సిలర్ కోన పత్రి కవిత కాజీరాం కూతురు పెళ్లి పందిరి కార్యక్రమంలో నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జాతీయ జెండా ప్రతిష్టతను కాపాడాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జాతీయ జెండాను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు విజ్జగిరి నారాయణ అన్నారు. ఆజాది కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఇంటింటా ఎగరేసిన జాతీయ జెండాలు చినిగిపోతున్నాయని, వెంటనే వాటిని తొలగించాలని కోరుతూ బుధవారం కలెక్టర్ రాజర్షి షాను కలిసి వినతిపత్రం అందచేశారు. పల్లె, పట్టణం తేడా లేకుండా ప్రతి ఇంటిపై జాతీయ జెండాలను ఎగురవేయడం స్వాగతించదగ్గ విషయమే అయినప్పటికీ జెండాలను తొలగించకపోవడంతో చినిగిపోతున్నాయని కలెక్టర్‌కు వివరించారు. ఇందుకు కలెక్టర్ స్పందించి త్వరలోనే తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విజ్జగిరి నారాయణ మాట్లాడుతూ ఆజదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఇంటింటా ఎగరేసిన జాతీయ జెండాలను ఇప్పటికీ తీసివేయలేదన్నారు. ప్రస్తుతం అవి చినిగిపోతున్నాయని పేర్కొన్నారు. జెండా గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఆర్అండ్‌బీ వద్ద ఏర్పాటు చేసిన భారీ జాతీయ జెండాను సైతం ప్రస్తుతం తొలగించారని, వెంటనే జెండాను ఏర్పాటు చేయాలనీ కోరినట్లు వివరించారు. ఈ విషయాలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంతోష్, ఉదయ్ కిరణ్, గెడ్డం రాము, రాజు, మర్సకోల బాపూరావు పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా వికలాంగుల నిరుద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులు కోరారు. ఈ విషయమై బుధవారం రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సదరం శిబిరంలో సరైన వైద్యం అందించాలన్నారు. 5 శాతం రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగాలు కేటాయించాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సలీం, ప్రధాన కార్యదర్శి సురేష్, సుకుమార్ ఉన్నారు.

దత్తాత్రేయ ఆలయంలో ఏలేటి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని పార్‌పెల్లి గ్రామంలోని దత్తాత్రేయ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం నిర్మల్ నియోజకవర్గ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ఆయనకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. రెండు రోజుల పాటు భక్తి శ్రద్ధలతో వార్షికోత్సవ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మెంగు అనిల్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

రేపటి నుండి ఉచిత కంప్యూటర్ శిక్షణ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ స్టూడెంట్ ఫోరం సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 29 నుండి ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు సొసైటీ అధ్యక్షులు రాహుల్, ప్రధాన కార్యదర్శి ఇఫ్తార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదిలాబాద్‌లోని ఓసియన్ కంప్యూటర్ సహకారంతో ఈ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు శిక్షణను వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 7569536323 నంబర్ సంప్రదించాలని సూచించారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఈ నెల 28న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కంది లక్ష్మారెడ్డి, పడకంటి కిష్టయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విశ్రాంత ఉద్యోగులు, పోలీస్ శాఖ (ఆరోగ్య భద్రత కార్డు కలిగిన వారు) సింగరేణి ఉద్యోగులు, జర్నలిస్టులకు నగదు రహిత శస్త్ర చికిత్సలు అందించనున్నట్లు తెలిపారు.

ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

- ఎస్పీ డా. జి.జానకి షర్మిల

నవతెలంగాణ-నిర్మల్

ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని ఎస్పీ డా. జి.జానకి షర్మిల ఆదేశించారు. బుధవారం సొన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేస రికార్డులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని ఆదేశించారు. మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామస్తులకు తెలియజేశాలన్నారు. ఆర్థిక, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం రిసెప్షన్, టెక్నికల్ రూంలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. పోలీస్ సిబ్బంది విధులు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సొన్ ఎస్సై సంతోషం రవీందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఉట్నూర్

ఉపాధి హామీని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని టెక్నికల్ అసిస్టెంట్ లత అన్నారు. బుధువారం మండలంలోని లింగోజితండా గ్రామపంచాయతీ ఎక్స్ రోడ్డు గ్రామంలో కూలీలు పనులు చేస్తున్నారు. పనులను లత పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు లేని కూలీలు తమ పేర్లు నమోదు చేసుకొని జాబ్ కార్డు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, కూలీలున్నారు.

సార్వత్రిక ఎన్నికలు..మారిన రాజకీయ సమీకరణలు

- డీలా పడ్డ బీఆర్ఎస్
- బలం పెంచుకున్న కాంగ్రెస్
- ఓట్లు రాబట్టేందుకు బీజేపీ వ్యూహాలు

నవతెలంగాణ-భైంసా



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో తాజాగా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ముధోల్ నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు మారిపోయాయి. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పవర్ రామారావు పటేల్ 98,252 ఓట్లు సాధించి, 23099 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ప్రత్యర్థిగా ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి అప్పటి ఎమ్మెల్యే 74253 ఓట్లు సాధించగా, కాంగ్రెస్ అభ్యర్థి బోస్లే నారాయణరావు పటేల్ కేవలం 15588 ఓట్లు సాధించారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ హవా ఉన్నప్పటికీ ముధోల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఓడిపోయింది. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అంతకు ముందే బీఆర్ఎస్ క్యాడర్ పెద్ద మొత్తంలో కాంగ్రె స్, బీజేపీ లో చేరిపోయింది. అయితే ముధోల్ నియోజకవర్గంలో విఠల్ రెడ్డి చేరికతో కాంగ్రెస్‌కి కొంత బలం చేకూరనుంది. ఇద్దరు ప్రత్యర్థులు నారాయణరావు పటేల్, విఠల్ రెడ్డిలు మిత్రులుగా మారి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పక్షాన నిలువనున్నారు. ఇక బీఆర్ఎస్ క్యాడర్ పూర్తిస్థాయిలో ఖాళీ కావడంతో అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీలో చేరిన రమాదేవి, సీనియర్ నాయకులు విలాస్ గాదేవార్ ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో క్యాడర్ తుడుచుకు పోవడం ఆ పార్టీకి పెద్ద మైనస్ అని చెప్పవచ్చు. అసలే గెలుపు ఉత్సవంతో ముందున్న బీజేపీ మరోసారి పార్లమెంట్ ఎన్నికల్లో తన సత్తా చాటడానికి రెడీ అవుతుంది. ఎమ్మెల్యే రామారావు పటేల్ ఎన్నికల్లో విజయం సాధించినప్పటి నుండి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. కోట్ల అభివృద్ధి పనులు మంజూరు చేయించడంతో పాటు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. దీంతో కార్యకర్తల్లో మరింత జోష్ పెరిగింది. బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడెం నగేష్ ఇప్పటికే కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించి ఆయన ప్రచారంలో ముందున్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ముధోల్ నియోజకవర్గంలో బీజేపీకి భారీ మెజార్టీ వచ్చింది. 100 రోజుల్లోనే గత ఫలితాల నేపథ్యంలో ముధోల్ నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు తారుమారయ్యాయి.

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు..!

- లీకేజీల నివారణకు కృషి
- అవసరం 30 ఎంఎల్‌డీ
- అందిస్తున్నది 24 ఎంఎల్‌డీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎండకాలం ప్రారంభమైన నేపథ్యంలో మున్సిపల్ పరిధిలో నీటి ఎద్దడి లేకుండా పురపాలక శాఖ చర్యలు చేపడుతుంది. అందులో భాగంగానే వీలిన వార్డులు, గత సంవత్సరం నీటి సమస్య ఎదుర్కొన్న కాలనీల్లో నీటి ఎద్దడి లేకుండా మున్సిపల్ అధికారులు ప్రణాళికలు చేశారు. లీకేజీలను నివారించడంతో పాటు కాలనీల్లో ఉన్న పరిస్థితులను తెలుసుకుంటు ప్రణాళికలు సిద్ధం చేస్తు దానికి అనుగుణంగా పనులు చేపడుతున్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో నీటి సమస్యనే ప్రధాన ఎజెండాగా తీసుకున్నారు. నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. దానికి అనుగుణంగానే చర్యలు చేపడుతున్నారు.



ఆదిలాబాద్ పట్టణ ముఖచిత్రం

పరిష్కారానికి సిద్ధమైన మున్సిపల్ యంత్రాంగం

పట్టణానికి 30 ఎంఎల్‌డీ నీరు ప్రతి రోజు అవసరమవుతుంది. ప్రస్తుతం 24 ఎంఎల్‌డీ నీటిని సరఫరా చేస్తున్నారు. క్రమం తప్పకుండా నీటిని అందిస్తున్న ఇబ్బందులు తప్పడం లేదనే ఆరోపణలున్నాయి. వేసవిలోని ఏప్రిల్, మే నెలలో సమస్యల మరింత తీవ్రం అవుతాయనే ఆలోచనతో మున్సిపల్ యంత్రాంగం సన్నద్ధమైంది. ఎక్కడ కూడా నీటి సమస్య ఉత్పన్నం కాకుండా ఇంజనీరింగ్ శాఖ అధికారులు చర్యలు చేపడుతున్నారు. కమిషనర్ సైతం నీటి సరఫరాపై అధికారులతో సమావేశం నిర్వహించి సూచనలు చేస్తున్నారు.



నీటి సమస్యలు రాకుండా చర్యలు

-ఖమర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ ఆదిలాబాద్.

ప్రస్తుతం పట్టణంలో 24 ఎంఎల్‌డీ నీటిని సరఫరా చేస్తున్నాం. నీటి సమస్యను అదిగమించేందుకు ఇప్పటికే ఆయా కాలనీలో బోర్‌వేల్ మెటిరియల్స్, ఇంటర్ కనెక్షన్లను ఏర్పాటు చేస్తున్నాం. వారం రోజుల్లో ఆ పనులు కూడా పూర్తి అవుతాయి. అవసరమున్న ఆరో ఎంఎల్‌డీని మీషన్ భగీరథ ద్వారా అందించేల చర్యలు తీసుకుంటున్నాం. అక్కడక్కడ ఉన్న లీకేజీల సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తున్నాం.

